
# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



| తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శుక్రవారం | 06.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం |
|---|---|---|---|---|---|





# ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

తెలంగాణ ఎడిటర్ విప్లవ చంద్రశేఖర్ | శుక్రవారం | 06.12.2024 | పేజీలు : 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం


## ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం

- సీఎం రేవంత్‌రెడ్డి



2 లో

## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్



## ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం

# ఎంత గొప్పది

### ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు : సీఎం రేవంత్

- ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం
- అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేక మొబైల్ యాప్
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, ప్రజాభూమి**

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి 2లో..

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్.. తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



**హైదరాబాద్, ప్రజాభూమి**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు మిగతా 2లో..

## రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది

- పగ, ప్రతీకారంతో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతుంది : హరీశ్‌రావు



**హైదరాబాద్, ప్రజాభూమి**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన 2లో..

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం

- డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్
- సీఎంగా ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్
- ముంబైలోని ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని, ఏపీ సీఎం, కేంద్రమంత్రులు

2 లో



## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

- ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదు
- మంత్రి కొండా సురేఖ ఆగ్రహం



**హైదరాబాద్, ప్రజాభూమి**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..మిగతా 2లో..

## కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

- సీఏపీఎఫ్ బలగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు
- యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా నియామకాలు
- ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు సత్వర చర్యలు
- రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి



**న్యూఢిల్లీ, ప్రజాభూమి**

కేంద్ర సాయుధ బలగాలు, అస్సాం రైఫిల్స్ లో లక్షకు పైనే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. గత ఐదేళ్లలో దాదాపు 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో బుధవారం వెల్లడించారు. ఖాళీగా ఉన్న సీఏపీఎఫ్, ఏఆర్ ఉద్యోగాల్లో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి వాటివల్ల ఏర్పడినట్లు తెలిపారు. విభాగాల వారీగా ఖాళీలు పరిశీలిస్తే.. అక్టోబర్ 30 నాటికి సీఏపీఎఫ్, ఏఆర్‌లో మొత్తంగా మిగతా 2లో...

## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు



2 లో

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

శ్రీహరికోట, ప్రజాభూమి

పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. ప్రోబా-3 శాటిలైట్లతో %ొ%ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

మొదటిపేజీ తరువాయి

నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

# కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

మొదటిపేజీ తరువాయి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

# జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

ఢిల్లీ, ప్రజాభూమి

జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

# తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది

హైదరాబాద్, ప్రజాభూమి



ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి గచ్చిబౌలి పీఎస్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె గచ్చిబౌలి స్టేషన్‌కు చేరుకొని బీఆర్ఎస్ నేతలను కలిశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. పాడి కౌశిక్ రెడ్డి ఏసీపీకి ఫోన్ చేసి అపాయింట్ మెంట్ తీసుకొని బంజారాహిల్స్ స్టేషన్‌కు వెళ్లారన్నారు. అక్కడ ఏసీపీ లేకపోవడంతో సీఐని ఫిర్యాదు తీసుకోవాలని పాడి కౌశిక్‌రెడ్డి కోరారన్నారు. సీఐని ప్రశ్నించినందుకు కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టారంటూ మండిపడ్డారు. ఉదయం 10 గంటలకు అరెస్టు చేస్తే ఇప్పటి వరకు రిమాండ్ చేయలేదని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లినందుకు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు ఇతర నేతలను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజలు ప్రభుత్వంపై తిరగబడే రోజు వస్తుందని.. పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలను కోర్టు మూసిన తర్వాత పంపించాలనే జాప్యం చేస్తున్నారని.. ఇందిరమ్మ రాజ్యం కాదని.. పోలీసుల రాజ్యం నడుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎమర్జెన్సీని తలపిస్తుందని.. అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పది

మొదటిపేజీ తరువాయి




రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

# ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం

- హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ
- రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు
- రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది
- మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి గట్టెక్కిన ఆర్టీసీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

హైదరాబాద్, ప్రజాభూమి




మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి తగ్గినట్లు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు 6 గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు.

# మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం

ఢిల్లీ, ప్రజాభూమి

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఫడ్నవీస్ మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదానంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, ఏపీ సీఎం చంద్రబాబు, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల నుంచి 19 మంది సీఎంలు హాజరయ్యారు.



# రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది

మొదటిపేజీ తరువాయి

సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. గచ్చిబౌలి పీఎస్ నుంచి విడుదలైన అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎఫ్ ఏఆర్ లు పోలీస్ స్టేషన్ నుంచి రావడం లేదని.. గాంధీభవన్ నుంచి వస్తున్నారంటూ మండిపడ్డారు .“రేవంత్ రెడ్డి పగ, ప్రతీకారంతో పాలన కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెట్టాలనే రేవంత్ పగబట్టాడు. రేవంత్ పాలన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలపిస్తోంది. ఎక్కడ డబ్బులు సంపాదించాలి ప్రతి పక్షాలపై పైచేయి సాధించాలని చూస్తున్నారు. రైతు డిక్లరేషన్‌లోని తొమ్మిది హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్పై సంతకాలు చేసి ఓట్లు వేయించుకున్నారు. ఆ హామీలు అమలు చేయాలని అడుగుతున్నాం.. తప్పా?. అని అన్నారు. పోలీసులు చట్టానికి లోబడి పని చేయాలి అన్నారు. పదవులు ఎవ్వరికీ శాశ్వతం కాదన్నారు. ” అంటూ హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిద్దిపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సిద్దిపేట, ప్రజాభూమి

కొండాపూర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది.

# కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

మొదటిపేజీ తరువాయి

1,00,204 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అందులో అత్యధికంగా సీఆర్పీఎఫ్‌లో 33,730 పోస్టులు, సీఐఎస్ఎఫ్‌లో 31,782 పోస్టులు, బీఎస్ఎఫ్‌లో 12,808 పోస్టులు, ఐటీబీపీలో 9,861 పోస్టులు, ఎస్ఎస్‌బీలో 8,646 పోస్టులు, అస్సాం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి.


యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జీడీ కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఏపీఎఫ్ సిబ్బందికి ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సీఏపీఎఫ్, ఏఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

## - చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు , పాడి కౌశిక్ రెడ్డి నీ వెంటనే విడుదల చేయాల ని తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులను నిరసిస్తూ గురువారం రోజున రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేయడం జరిగింది మరియు రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలన సాగి స్తూ చేస్తున్న అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయా లని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరి గింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకు లు ఉల్లెంగల ఏకానందం మాట్లాడుతూ ఆరు గ్యారం టీల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పై హామీల అమలు కోసం నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న హరీష్





రావు మరియు పాడి కౌశిక్ రెడ్డి ని వెంటనే విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర మొత్తం అగ్నిగుండంగా మారుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వంతడుపుల సంపత్, మింగని రమేష్, పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, ఎలుక ఆంజనేయులు,పొన్నం అనిల్, ఖమ్మం కృష్ణ, బండారి కుమారస్వామి, చిందం చంద్రమౌళి, బుడిగే పర్శరములు, పుప్పాల కనకయ్య, నోముల రాజేష్, వేల్పుల మల్లయ్య, దేవేందర్, తిరుపతి,మల్లేష్, రమేష్, అశోక్, బాబు, సాగర్, నవీన్, అరవింద్ శ్రీనివాస్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు..

## వాగేశ్వరి కళాశాలలో పవర్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు





ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరి యంత్ర కళాశాలలో ఈ ఈ ఈ విభాగానికి చెందిన విద్యార్థులు పవర్ క్లబ్ ఆధ్వర్యంలో "వోల్టాఫై 2 కే 24" అనే పేరుతో రెండు రోజుల నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసియంను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమ పురస్కర్ణలో రెండవ రోజు టెక్నికల్ ఈవెంట్స్ తో పాటు టెక్నికల్ క్విజ్, ట్రెజర్ హబ్,ఆట పాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి మెంబెర్స్ వి.వినోద్,ప్రకాష్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కన్వీనర్ మరియూ ఈ ఈ ఈ విభాగాధిపతి కే.చంద్రమౌళి , కే రమేష్,ఫ్యాకల్టీ కో - ఆర్డినేటర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా గుర్రం వాసు ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి , గన్నేరువరం



యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా విభాగానికి ఇటీవల జరిగిన ఎన్ని కల్లో మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన గుర్రం వాసు కరీంనగర్ జిల్లా ఉపాధ్య క్షు నిగా జనరల్ స్థానంలో జిల్లాలో 2వ అత్యధిక ఓట్ల (5530) తో గెలుపొం దారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా యువత తన మీద నమ్మకం తో ఓట్లు వేసి ఈ పదవిలో గెలిపించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందినందుకు గర్వాంగా ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి, యువత సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని,తనతో పాటు వివిధ పదవుల్లో గెలుపొందిన వారికి గుర్రం వాసు శుభాకాంక్షలు తెలిపారు.

## 7వ తేదీన ప్రత్యేక బీసీ కమిషన్ పర్యటన

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల



ఈ నెల 7వ తేదీ శనివారం ప్రత్యేక బీసీ కమిషన్ కరీంనగర్ జిల్లా కేంద్రా నికి రానుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు రాష్ట్రంలోని స్థానిక సంస్థల లో వెనుకబాటుతనం, వాటి స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షున్నమై న, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ఒక ప్రత్యేక బీసీ డెడికే టెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో కమిషన్, సభ్యులు ఈ నెల 07-12-2024 తేదీ శనివారం ఉదయం 10.30 నుంచి 2.00 వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రజా అభిప్రా యము సేకరిస్తారని పేర్కొన్నారు. రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు తెలుగు, ఇంగ్లీష్ భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల చైర్మన్, డెడికే టెడ్ కమిషన్ వారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సంధానకర్తలుగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలి

### - యువజన కాంగ్రెస్ నేతల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంధానకర్తలుగా పని చేయాలని పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా అట్ల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోండ్ర సురేష్ (మాన కొండూర్), కర్ర మణికంఠ (తిమ్మాపూర్), రాపోలు నవీన్ (గన్నేరువరం), కర్రావుల సందీప్ (బెజ్జంకి), ఎర్రోజు సంతోష్ (ఇల్లంతకుంట)లు గురువారం మర్యా దపూర్వ కంగా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసినప్పుడు ఆయన వారిని శాలువాలతో సన్మానించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత





బలోపేతం చేయడంలోనే కాకుండా ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రీయాశీలక పాత్ర పోషించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై నిర్వహిస్తున్న ప్రజాపాలన -ప్రజావిజయోత్సవాల్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలన్నా రు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ యువ జన కాంగ్రెస్ కష్టపడి పని చేయాలన్నారు. అన్ని పంచా యతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన వారిని గెలి పించే బాధ్యత యువజన కాంగ్రెస్ పైననే ఉందని ఎమ్మె ల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్య క్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్,కాంగ్రెస్ యువజన నాయకులు గోగూరి నర్సింహారెడ్డి,బండారి రమేశ్, పోలు రమేశ్,పోలు రాము, ఇర్ఫాన్, ఆశిష్ పాషా, మాతంగి అనిల్, డి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

భూమి పట్టా చేపిస్తానని చెప్పి పలుమార్లు డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐ తెలి పిన వివరాలు.. ఓ భూ వివాదంలో మధ్య వర్తిగా వచ్చిన గుగ్గిళ్ల తిరుపతి, శీలం పద్మ నుంచి రూ.లక్ష తీసుకున్నాడని, దీనిపై తిరుపతిపై కేసు నమో దు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఎవరైనా పెద్ద మనిషిగా వ్యవహరిస్తూ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు




## నేడు అల్ఫోర్స్‌లో శ్రీ శతచండీ మహాయాగం



ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

అమ్మ వారి ఆరాధన వలన అష్టఐశ్వర్యాలతో పాటు ఆయూరారోగ్యాలు సిద్ధిస్తాయని తద్వారా శాంతియుతమైన జీవితాన్ని కొనసాగిస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రుత్వికులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో రుత్వికుల వేద పఠనంచే వైభవోపేతంగా, శోభాయమానంగా నిర్వహింపబడే శ్రీ శతచండీ మహాయాగం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృపాకటాక్షములతో అల్ఫోర్స్ లో చండీమాతను చాలా గొప్పగా ఆరాధించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం నుంచి మొదలుకొనిఆదివారం వరకు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ డా? గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వంజీ మహారాజ్ విచ్చేస్తున్నారని చెప్పారు. మహాలింగార్చన మరియు క్రమార ఈ కార్యక్రమమంలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగాలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### - విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు




ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్య కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలలు, హాస్టళ్లను ఆయన సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలన్నారు. శుభ్రమైన మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. వంట పాత్రలను, వంట చేసే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పేర్కొన్నారు. బయట నుంచి వచ్చే ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ లోకి అనుమతించరాదని తెలిపారు. హాస్టల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ అవసరమైన మేరకే ఆహార సరుకులకు ఇండెంట్ సమర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. శీతాకాలం నడుస్తున్నందున ఎక్కడైనా గీజర్లు పాడైతే వెంటనే మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. హాస్టళ్లకు నాణ్యమైన సరుకులను ఎంపిక చేసామని, సరఫరాదారు నాసిరకం సరుకులు సప్లై చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బోయిని వేణుగోపాల్


- అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి..
- భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష



ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం అధ్యక్షుడిగా బోయిని వేణుగోపాల్ గెలుపొందిన సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్,చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని బోయిని వేణు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వేణుకు తిరుపతి రెడ్డి శాలువా కప్పి సన్మానం చేసి అభినందిస్తూ స్వీటు తినిపించారు. ఇలాగే కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఇంకా అధిరోహించాలని హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దిన్,యువజన నాయకులు వరుకొలు సంతోష్ , గొట్టే రఘు బాబు,జిల్లాల రమేష్,మండల నాయకులు కవ్వంపల్లి సంజీవ్,నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి




ప్రజాభూమి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహనీయుని వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి ఒక ప్రకటనలో తెలి పారు. ప్రపంచ మేధావి మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి డిసెంబర్ 6. ఈరోజు అత్యంత విషాదకరమైన రోజు, ఈ రోజున అణగారిన వర్గాలకు, అభాగ్యులకు అండగా ఉన్న అఖండ జ్యోతి ఆరిపోయినది. తను లేకున్నా ఎల్లవేళలా అణగారిన వర్గాలకు అండగా ఉండేం దుకు అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఆ మహామనిషి మహాపరినిర్వాణ రోజు సందర్భంగా ఘనమైన అశ్రునివాళులు అర్పించుటకు అంబేద్కర్ సంఘాల నాయకులు, జే ఏ సి నాయకులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని తెలిపారు అనంతరం జే ఏ సి కన్వీనర్ వంతడుపుల సంపత్ మాట్లాడుతూ వర్ధంతి కార్యక్రమం అనంతరం భవిష్యత్ కార్యాచరణ పై జే ఏ సి ముఖ్య సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు

## ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తా

- మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి..
- ప్రతి పట్టభద్రుడు డిసెంబర్ 09 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలి.
- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,కరీంనగర్

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు...గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని.. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని.. వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..

**డిసెంబర్ 09లోపు ఓటును నమోదు చేసుకోవాలి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ డిసెంబర్ 09వరకే ఉందని .కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం 0924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు..ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాఫ్‌లి చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు. అని పేర్కొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం

- ప్రభుత్వం కక్ష సాదింపు చర్యలు మానుకోవాలి
- హరీష్ రావును బేషరతుగా విడుదల చేయాలి
- మండల అధ్యక్షుడు గంప వెంకన్న డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం



మాజీ మంత్రి హరీష్ రావు ,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న తీవ్రంగా ఖండించారు.రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని గంప వెంకన్న అన్నారు. ప్రజా స్వామ్యంలో ఎమ్మెల్యే ఫోన్ ను ప్రభుత్వం ట్యాపింగ్ చెయడం దురదుష్టకరమని, లిరెవంత్ రెడ్డి పాలన పైన దృష్టి పెట్టడం మానేసి పాలన చేతగాక ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చెయడం అప్రజాస్వామికమని గంప వెంకన్న అన్నారు. మీ అరెస్టులకు బెదిరింపులకు బిఆర్ ఎస్ పార్టీ బయపడదు అని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజ క్షేత్రంలో అడుగుతూనే ఉంటామని, బీఆర్ఎస్ పార్టీకి పోరాటాలు, అరెస్ట్ లు కొత్త కాదని, అరెస్టు చేసిన మా నాయకులను వెంటనె విడుదల చెయాలని గంప వెంకన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర బిఆర్ ఎస్ కార్యకర్తలు మొత్తం మా నాయకుల కోసం పోరాటం చేస్తారని, సర్కార్ మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు చేయించే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని గంప వెంకన్న అన్నారు. ప్రభుత్వం అక్రమ కేసులు, అరెస్ట్ లతో బీఆర్ ఎస్ నేతలను బెదిరింపులకు గురి చేస్తోంది అని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిపక్షాలపై దౌర్జన్యం, వేధింపులని ఆపి పాలనపై దృష్టి పెట్టాలని గంప వెంకన్న అన్నారు.

## భారాస ఆధ్వర్యంలో 'గురుకుల బాట'



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:



రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస మరణాలు, ఇతర విషాద ఘటనల నేపథ్యంలో.. ఆయా విద్యాసంస్థల్లో నెలకొన్న పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు భారాస తరపున 'గురుకుల బాట' పేరుతో మండలంలోని బీసీ గురుకుల పాఠశాలను గురువారం రోజున జిల్లా బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ ద్యావ మధు సుధన్ రెడ్డి అధ్వర్యంలో గురుకుల పాఠశాలను సందర్శించారు. ముందుగా పాఠశాల విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ గురుకులాలు బాగయ్యేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని.. బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు 'గురుకుల బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బిఆర్ఎస్వి నాయకులు వివరించారు.అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు సహాయం చేయడానికే వచ్చామని, అంతే తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బందారపు అజయ్ గౌడ్ బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు సుంకె అనిల్, బిఆర్ఎస్వి నాయకులు మామిడిపల్లి అఖిల్, జక్కుల వెంకటేష్, జలంధర్ రెడ్డి, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు

### ముస్తాబాద్ గురుకుల పాఠశాల సందర్శనకు

# బీఆర్ఎస్ నాయకులకు "అనుమతి నిరాకరణ

- పిల్లల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడుతుందని నిరాకరిస్తున్నారు
- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ప్రభుత్వం పై ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్



ముస్తాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి సందర్శన చేయడానికి వెళ్లారు కానీ ప్రిన్సిపల్ స్కూల్ లోపలికి వెళ్లడానికి అనుమతించలేదు.ఇట్టి విషయమై ఎంఈఓ కి ఫోన్ చేసి



మాట్లాడితె బీఆర్ఎస్ పార్టీ నాయకులను,ప్రెస్ వాళ్ళకి, ఎవరిని కూడా అనుమతించొద్దని పైనుంచి ఆర్డర్స్ ఉన్నాయని ఎంఈఓ చెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం బట్టబయలు కాకుండా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఎవరిని కూడా గురుకులాల సందర్శన చేయకుండా ఆరాచకపు పాలన చేస్తుందని, విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యా వ్యవస్థ సర్వనాశనం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గురుకులాలలో పిల్లలు పిట్టల్ల రాలిపోతున్నా ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలని వెయ్యి గురుకులాలు ప్రారంభించి ఆ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ది అయితే అదే పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ పిల్లల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, మండల ఇన్చార్జ్ గాడిచర్ల భరత్, మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు,సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంతరావు

ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంత రావు ఆధ్వర్యంలో జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు మరియు స్టాఫ్ నర్స్ కు ఎన్ సి డి మరియు ఆ బా (ABHA) కార్యక్రమం పై శిక్షణ ఇచ్చినారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రక్త పోటు, మధుమేహము, గుండె సంబంధిత వ్యాధులు, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మొదలగు



వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయవలెనని, అత్యవసర చికిత్స అందించాల్సిందిగా సూచిస్తూ,ABHA (ఆ బా) ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ వ్యాధిగ్రస్తుల వివరాలు ఐడి కార్డులో నమోదు చేయడం గురించి అవగాహన కల్పించారు. జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్‌లకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూ టీ డి ఎంహెచ్వో డాక్టర్ ఎస్ రజిత, డాక్టర్ వేణు గోపాల్‌రెడ్డి, డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ సంపత్ కుమార్ మరియు డీడియం కార్తీక్, హెచ్ ఇ బాలయ్య పాల్గొన్నారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో అధిక కేసులని పరిష్కరించాలి




ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత ఇన్సూరెన్స్ కంపెనీ అడ్వకేట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. 14 డిసెంబర్ 2024 రోజున జరుగు నేషనల్ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ టి వెంకటి, గుణవంతసింగ్,సీహెచ్ మహేష్ గౌడ్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు

## సీఎం కప్ పోటీలపై సమీక్ష




ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ -2024 పోటీలకు సన్నద్ధమవుతోంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీల నిర్వహణకు అధికా రులు సిద్ధమవుతున్నారు. ఆయా శాఖల అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో స్పెషల్ ఆఫీసర్ జడ్పీ సీఈవో శ్రీనివాస్, సమావేశమై నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాము, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ రావు, డిప్యూటీ తాసిల్దార్ వినయ్ కుమార్, ఎస్సై నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సెక్రటరీలు, వివిధ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కొంత మెరుగు

- పెరుగుతున్న గాలిలో నాణ్యత

న్యూఢిల్లీ, ప్రజాభూమి



ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయానగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముండ్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.


# ఆరు గ్యారంటీల అమలకు కృషి చేయండి

- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే నెరవేర్చాలని గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గంగాధర మండల ఎమ్మార్వో అనుపమ కు వినతి పత్రం అందజేశారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 420 మాటలతో అర్థం కాని 66 వాగ్దానాలతో 6 గంట గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను సబ్బండ వర్గాలను, కర్షక కార్మిక రైతు విద్యార్థి యువకులను మోసం




చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెక్కడానికే లక్ష్యంగా చేసుకొని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటికి సంవత్సరం గడుస్తున్నా సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను మరిచి మతిమరుపు రాజకీయాలను చేస్తూ నేడు కేసీఆర్ను ప్రభుత్వాన్ని మించి ప్రజలను మోసం చేయడం దురదృష్టకరమని అన్నారు. అదేవిధంగా స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో తెలంగాణ అభివృద్ధి పైన దృష్టి పెట్టి వారి సహకారాలు తీసుకోవాలని కానీ, మీరు మంత్రి పైన అనుచిత వాక్యాలు కాంగ్రెస్ నాయకులు కానీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మానుకోవాలని సందర్భంగా శ్రవణ్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

# కాంగ్రెస్ ప్రజా పాలన ఫెయిల్...

- అధికారం కోసం కాంగ్రెస్ అంకెల గారడి
- 6గ్యారంటీల పేరుతో రేవంత్ సర్కార్ మోసం
- రైతు భరోసాకు పంగణామం
- ప్రభుత్వ మోసాన్ని ఎండగట్టాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

రైతు భరోసా ఇవ్వకుండా, అరకోర రుణమాఫీ చేసి రైతు పండుగ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని, అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి అమలు చేయడం చేతకాక చేతులెత్తేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో 6 గ్యారెంటీలు.. 66 మోసాలు అంటూ రేవంత్ సర్కార్ వైఫల్యాలను ఎండ గడుతూ నియోజక వర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, సీనియర్ నాయకులు కరివేద మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ పోరుబాట కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఏం ఉద్ధరించారని విజయోత్సవ సంబరాలు చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకునేది ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా అని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా, 6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా, ఆడబిడ్డలకు రూ .2500 ఇచ్చినందుకా? నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..?రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..?అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు



చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని కృష్ణారెడ్డి విమర్శించారు. రూ. 500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, , మానకొండూరు మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, గన్నేరువరం మండల అధ్యక్షుడు నగునూరి శంకర్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దొంగల రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# ఏపీ ప్రభుత్వంతో గూగుల్ మధ్య కీలక ఒప్పందం

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందాలు
- టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుడుగు
- ఈజ్ ఆఫ్ లివింగ్ మా ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి నారా లోకేశ్ వెల్లడి



**అమరావతి,ప్రజాభూమి:**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి, ఏపీ రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సచివాలయంలో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిన జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ద్వారా ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నా రు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరు గైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు లక్ష్యమని తెలిపారు. గూగుల్‌తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవ డంతో పాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుంద ని, తద్వారా అపారమైన అవకా శాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటు న్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి కట్టుబడి ఉంది.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నాం

- రాబోయే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి
- సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్**

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధితో ముందుకు వెళతామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలను నగరంలోని కళాభారతిలో గురువారం సాయంత్రం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన





సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఏడాదిలోనే 50 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తి చేశామని, ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మందికి ఇండ్లను మంజూరు చేయబోతున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రతి పథకం పూర్తిస్థాయిలో అమలు చేయడంలో జిల్లా అధికారుల సమన్వయాన్ని అభినందించారు. ఈ విజయోత్సవాల్లో ప్రజలంతా భాగస్వామి కావాలని కోరారు.

**ఆకట్టుకున్న 'ప్రజా పాలన' నృత్య నాటకం**

ప్రజాపాలనపై తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన "జయ జయహే ప్రజాపాలన" నృత్య నాటకం ఎంతగానో ఆకట్టుకుంది. 40 మంది కళాకారులు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేసే నృత్య నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన గేయాలు, నృత్య ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్టీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, సమైక్య సంఘాల సభ్యులు, కళాకారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ఆవిష్కరించిన సీఎం

- కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వర్చువల్ పాల్గొన్న అధికారులు



**ప్రజాభూమి బ్యూరో, కరీంనగర్**

పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ఆవిష్కరణ-మోడల్ హౌస్ ల నిర్మాణానికి శ్రీకారం పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంత కుమారి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టరేట్ నుంచి వర్చువల్ గా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మీకిరణ్ (రెవెన్యూ), కలెక్టరేట్ సూపరింటె%శీ%డెంట్ మాధవి, గృహ నిర్మాణ శాఖ డీఈలు గంగాధర్, వెంకటరమణ, ఏఈలు పాల్గొన్నారు.

# తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం

**హైదరాబాద్,ప్రజాభూమి**



యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు.టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

# సౌదీలో డ్రగ్స్ కేసులో భారతీయుడికి మరణశిక్ష

**మీరట్,ప్రజాభూమి:**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణల కేసులో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడికి సౌదీ అరేబియా కోర్టు మరణ శిక్ష విధించింది. యూపీలోని మీరట్ జిల్లాలో ఉన్న ముండాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచౌటి గ్రామానికి చెందిన మహ్మద్ జైద్ (36)కు సౌదీ అరేబియా కోర్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై మరణశిక్ష విధించింది. డ్రగ్స్ కేసులో 2023 జనవరి 15 నుంచి జైద్ జెడ్డా సెంట్రల్ జైలులో మగ్గుతున్నాడు. సౌదీలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ముండాలి పోలీసులు మంగళవారం రాచౌటి గ్రామంలోని జైద్ కుటుంబ సభ్యులకు ఈ సమాచారం అందించారు. దాంతో, అతని కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు. జైద్ తరఫున అతడి కుటుంబ సభ్యులు వాదించాలనుకుంటే, వారు సౌదీ అరేబియా అంతర్గత మంత్రిత్వ శాఖను, సంబంధిత కోర్టును సంప్రదించవచ్చని ఆ నోటీసులో పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలు ఎదుర్కొంటున్న జైద్ 2023 జనవరి 15 నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా సెంట్రల్ జైలులో ఉన్నాడని నోటీసులో పేర్కొన్నారు. మక్కాలోని క్రిమినల్ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అక్కడ జైద్ కు మరణశిక్ష విధించారు. జైద్ 2018లో సౌదీ అరేబియా వెళ్లి ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడని జైద్ తమ్ముడు మహ్మద్ సాద్ తెలిపారు. సౌదీలో తన సోదరుడు ప్రమాదానికి గురయ్యాడని, ఆ క్రమంలో అతడికి ఆహారం, ఇతర రోజువారీ అవసరాలు తీర్చినందుకు బదులుగా స్థానిక పోలీసు ఒకరు తన సోదరుడిని డ్రైవర్ గా వాడుకుంటున్నాడని మహ్మద్ సాద్ ఆరోపించాడు. భారత్ కు తిరిగి వెళ్తానని తన సోదరుడు పట్టుబట్టడంతో అతడిని తప్పుడు కేసుల్లో ఇరికించారని సాద్ చెప్పారు.

# ప్రయాణికులకు తీపికబురు చెప్పిన రైల్వే

- జనరల్ బోగీలను పెంచనున్న సౌత్ సెంట్రల్ రైల్వే



న్యూఢిల్లీ, ప్రజాభూమి

ఎక్స్ప్రెస్, సూపర్ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. అవి కూడా ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఎల్.హెచ్.బి కోచ్ లు ఉంటాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. జోన్ పరిధిలోని 21 జతల రైళ్లకు అదనగా 80 ఎల్.హెచ్.బి బోగీలను అందుబాటులోకి తీసుకొస్తామన్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు. రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల రూపం కూడా మారబోతున్నది. ఇన్నాళు రైళ్లలో పాతకాలం నాటి సాధారణ బోగీలే ఉన్నాయి. చాలా రైళ్లలో రెండే బోగీలు ఉండటంతో పేద ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దాని కారణంగా జనరల్ బోగీల సంఖ్యను పెంచేందుకు రైల్వేబోర్డు కార్యాచరణ ప్రారంభించింది. కొత్తగా వస్తున్న జనరల్ బోగీలను ఎల్.హెచ్.బి పరిజ్ఞానంతో తయారుచేసినవి ప్రవేశ పెడుతున్నారు. పాత తరం ఐసీఎఫ్ బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బి బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటాయి. ఇందులో ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు సైతం తక్కువ నష్టం ఉంటుందంటున్న రైల్వే అధికారులు. ఏసీ, స్లీపర్ క్లాస్ లలో మాత్రమే ఎల్.హెచ్.బి బోగీలను రైల్వే శాఖ ప్రవేశపెడుతూ వచ్చింది. కానీ తాజాగా ఇప్పుడు జనరల్ క్లాస్ లలో ఎల్.హెచ్.బి కోచ్ లను అందుబాటులోకి ఇస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఎల్.హెచ్.బి కోచ్లను 66 కోచ్లను ప్రవేశపెట్టారు. గౌతమి, దక్షిణ్, నారాయణాద్రి తదితర ఎక్స్ప్రెస్ రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి జనరల్ కోచ్ లు వచ్చాయి. రైల్వేశాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి బోగీలను దశలవారీగా జత చేస్తోందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఫలితంగా రోజూ అదనంగా 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది. సాధారణ ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

# త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తా..

- చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం: కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వెల్లడి



అమరావతి, ప్రజాభూమి

చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శిస్తానని కేంద్రమంత్రి తెలిపారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. ఢిల్లీలో గృహప్రవేశం సందర్భంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మీడియా ప్రతినిధులకు గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి ఈమేరకు ప్రకటన చేశారు. దీంతో పోలవరం ప్రాజెక్ట్‌పై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడి లాంటిదని.. దీనిని 2027 నాటికి పూర్తిచేస్తామని ఢిల్లీలో కేంద్రమంత్రి తెలిపారు. కాగా జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభంకాబోతోంది. దీన్ని 2026 మార్చి కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 70వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా ఉండబోతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగాయి. అయితే రివర్స్ టెంటర్ కారణంగా పదిహేడు నెలల పాటు నిలిచిపోయాయి. జగన్ పాలనలో ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగని పరిస్థితి. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 71.93శాతం 2014-2019 మధ్య టీడీపీ హయాంలో పూర్తి అయితే.. ఆ తరువాత ప్రభుత్వ హయాంలో కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని పార్లమెంటులో గణాంకాలను అందజేశారు.

2024-25లో రూ.12,500 కోట్లు నిధులపై కేంద్రం దృష్టిసారించింది. ఈ నిధులతో డయాఫ్రంవాల్‌తో పాటు పలు కీలకమైన పనులను పూర్తి చేయనున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా పూర్తి అవుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనేది కేంద్రం మాట. పాత డయాఫ్రం వాల్ నష్టపోవడంతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.1200 కోట్లు అవసరం అవుతాయని కేంద్రం అంచనా వేసింది. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కోసం రూ.31,500 కోట్లు అవసరం అవుతాయని సర్కార్ నిర్ణయించింది. దాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. వరదల సమయంలో నీటి లీకేజ్ ప్రధాన సమస్యగా ఉండటంతో దీనికి నూతన సాంకేతికతను ఉపయోగించనున్నారు. 2019- 24 మధ్య వైసీపీ హయాంలో ప్రాజెక్ట్ నిధులు సరైన విధంగా వినియోగించలేదని విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 7.2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే కాకుండా 28.5 లక్షల మందికి తాగు నీరు అందుతుంది. 960 మోగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కేంద్రం ప్రయారిటీగా భావిస్తోంది.

# నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన




న్యూఢిల్లీ, ప్రజాభూమి

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

# "రాజ్యాధికారం"తోనే అంబేడ్కర్‌కి నివాళి

ప్రజాభూమి,హైదరాబాద్:

భారతదేశ చరిత్ర గురించి చెప్పుకోవాల్సి వస్తే అంబేద్కర్ కి ముందు అంబేద్కర్ తర్వాతనని చెప్పుకోక తప్పని జగమెరిగిన చారిత్రక సత్యం. భారతదేశ చరిత్రను ప్రభావితం చేసినటువంటి ప్రముఖ వ్యక్తులలో అత్యంత ప్రభావశీలతమైన వ్యక్తులలో ముఖ్యులు మహనీయులు డా. బాబాసాహెబ్ అంబేద్కర్. ఎందుకు మరి భారతదేశ చరిత్రకి అంబేద్కర్ కి అంతటి ప్రాముఖ్యత ఉన్నదే అంటే అంబేద్కర్ పుట్టడాని కంటే ముందు భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులు అన్ని కూడా అగమ్యగోచరంగా ఉన్నాయి. దాదాపు 2000 సంవత్సరాలుగా భారతదేశంలో కొందరి స్వప్రయోజనాల కోసం భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులన్నీ తమ గుప్పెట్లో పెట్టుకున్న వారు ఈ దేశం లో 10% ఉన్న అగ్రవర్ణ పాలకులు, వారి పాలన మూలంగా భారతదేశంలో 90% పైగా ఉన్న అణగారిన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం సోదరుభావం ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో బ్రతికే సమాన హక్కులు లేవు.10% ఉన్న అగ్రవర్ణాలు 90% ఉన్న అణగారిన వర్గాలని 2000 సంవత్సరాలుగా తమ గుప్పిట్లో పెట్టుకోని బానిసలుగా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేవుడి వలె వచ్చి భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులని అన్నీ కూడా సమానం చేసిన ఒకే వ్యక్తి అతనే డాక్టర్.అంబేద్కర్. ఇక అంబేద్కర్ గురించి చెప్పుకోవాల్సి వస్తే తను ఏప్రిల్.14.1891 న మధ్యప్రదేశ్ లోని "మౌ" అనే గ్రామంలో రాంజీ సక్పాల్ బీమాబాయి అనే దంపతులకు 14'వ సంతానంగా జన్మించాడు. డిసెంబర్.6.1956 న మహా పరినిర్వాణం చెందాడు. అంబేద్కర్ యొక్క కీర్తిని తగ్గించి చూపించడానికి దేశాన్ని పాలిస్తున్న అగ్రవర్ణ నాయకులు ఏ విధంగా చిత్రించి పెట్టారంటే అంబేద్కర్ అంటే దళిత కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలు పడి ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అనే గొప్ప గ్రంథాన్ని రాసి ఒక గొప్ప సంఘసంస్కర్తగా చిత్రీకరించారు పెట్టారు. కానీ అంబేద్కర్ అణగారిన వర్గాలకు ఏమి లక్ష్యాన్ని సాధించుకోవాలాని చెప్పాడో పాఠ్యాంశాల రూపంలో చెప్పకపోవడం దేశ అగ్రవర్ణ పాలకుల స్వార్థ బుద్ధికి నిదర్శనం. అంబేద్కర్ గురించి ఉద్దేశపూర్వకంగా తప్పుగా రాసి అంబేద్కర్ స్థాయిని తగ్గించి రాసిన చరిత్రనే నేడు ఎందరో మేధావులు, విద్యావంతులు అదే సత్యమని కూడా నమ్ముతున్నారు.కానీ అంబేద్కర్ అంటే మనం గుర్తు చేసుకోవాల్సింది అతను ఒక దళితుడనో ఎన్నో కష్టాలు కన్నీళ్లు పడి భారత రాజ్యాంగ రాశాడని దేశానికి ఒక దిక్సుచిగా మారిన ఒక సంఘసంస్కర్త మహనీయుడుగా చూడడం మాత్రమే కాదు, అంబేద్కర్ అంటే సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, అంబేద్కర్ అంటే ఉచిత స్కాలర్షిప్లు, అంబేద్కర్ అంటే రిజర్వేషన్లు అనే అంశాలనే చర్చించుకోవడం కాదు, అంబేద్కర్ అంటే 10% అగ్రవర్ణాలకి 90% అణగారిన వర్గాలకి ఒక సైద్ధాంతిక గీత గీసి అసమానతలు పెంచి పోషించి కావాలనుకునే అగ్రవర్ణ సమాజానికి సమ సమాజం కావాలనుకునే ప్రజాస్వామ్య గణతంత్ర విలువలు కావాలనుకునే 90% అణగారిన సమాజానికి మధ్య సామాజిక రాజకీయ సాంస్కృతిక భావజల పోరాటం చేసి రాజ్యాధికారంతో సమాజాన్ని మార్చడం, సమాజంతో రాజ్యాధికారానికి రావడం ఒక సైకిల్ ప్రాసెస్ వలె సామాజిక పరివర్తన చేయడమే అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాళి తప్ప, అతని జయంతి వర్ధంతులు వచ్చినప్పుడు ఏదో ఒక పండగ వాతావరణం వలె చేసి మరుసటి రోజు మళ్ళీ సాధారణ సంప్రదాయక తాత్కాలిక




- పుల్లెంల గణేష్ (ధర్మ సమాజ్ పార్టీ, స్టడీ అండ్ రీసెర్చ్ టీం రాష్ట్ర ఇంచార్జ్)
- 9553041549

భౌతిక పదార్థాల కోసం జీవితం గడపడమే నేడు అంబేద్కర్ మార్గంలో పోయే వ్యక్తుల, సంఘాలు,పార్టీల లక్ష్యం కాకూడదు.! అంబేద్కర్ ని మించిన గొప్ప దేశభక్తుడు నేటి వరకు లేడు భవిష్యత్తులో పుడతాడని అని కూడా ఆశించలేము ఎందుకంటే భారతదేశాన్ని అంబేద్కర్ ఎంతగా ప్రేమిస్తే తన భార్య, పిల్లల్ని చంపుకొని సర్వస్వం కోల్పోయి భారతదేశం అత్యంత ఉన్నత స్థానంలో ప్రపంచానికె పెద్దన్నగా ఉండాలని, ఆదర్శమైన పాలనని ప్రపంచమంతా భారతదేశం నుండే గ్రహించాలని ఎన్నో కలలు కని ప్రపంచంలో ఏ దేశానికి లేని సర్వకాలికమైన సర్వజనమైన విశ్వజీనమైన మహోన్నత భారత రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకి గొప్ప బహుమతిగా ఇచ్చాడు. అంబేద్కర్ స్థాయిని తగ్గించడం కోసం ఈ దేశ అగ్రవర్ణ నాయకులు అంబేద్కర్ ఒక అణగారిన వర్గాల నాయకుడిగా తప్పుగా పాఠ్యాంశాల్లో చిత్రీకరించారు కానీ అంబేద్కర్ ఒక అణగారిన వర్గాలకి మాత్రమే కాదు భారతదేశం మొత్తానికి నాయకుడు, భారతదేశమే గర్వించదగ్గ గొప్ప వ్యక్తుల్లో మొదటివాడు, ప్రపంచమంతా ఒక దేశం అయితే ఆ ప్రపంచానికి నాయకుడే డా. అంబేద్కర్ అంతటి స్థాయి,అర్హత ఉన్న వ్యక్తి కాబట్టే అతనిలోని జ్ఞాన శక్తిని గ్రహించి ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అత్యంత ప్రముఖుల్లో అంబేద్కర్ మాత్రమేననే సత్యాన్ని ప్రపంచానికి చూపించడం కోసమే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ జన్మదినం ఐన ఏప్రిల్ 14 ని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశించి నిర్ధేశించింది. అంబేద్కర్ దళిత కులంలో పుట్టి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తిగా దేశ అగ్రవర్ణ పాలకులు తప్పుగా చిత్రీకరించారు కానీ అంబేద్కర్ ఒకపక్క భారతదేశం ఎల్లకాలం స్వేచ్ఛ సమానత్వం సోదరుభావం ప్రజాస్వామ్య గణతంత్ర భావాలతో విరజిల్లేలా కలలుగని వాటిని భారత రాజ్యాంగంలో పొందుపరిచి, ఒకపక్క బ్రిటిష్ పాలకుల మీద రాజీ పడని స్వాతంత్ర పోరాటం చేస్తూనే, ఈ దేశంలో ఉన్న నాటి అగ్రవర్ణ నాయకులతో కూడా అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొన్నది. ఎందుకంటే బ్రిటిష్ పాలకులని వెళ్లగొట్టి ఈ దేశంలో 10% అగ్రవర్ణ నాయకులు మళ్ళీ పాలకులై పూర్వం భారతదేశం 90% అణగారిన సమాజాన్ని బానిసలుగా చేసుకున్నట్టే స్వాతంత్రానంతరం అదే అణగారిన సమాజాన్ని బానిసలుగా,పాలితులుగా చేసుకోవలెనే దృఢమైన సంకల్పం పెట్టుకున్నరు. అందుకే అంబేద్కర్ అణగారిన సమాజానికి హక్కులు సాధించే మార్గంలో అలుపెరుగని రాజీ పడని వీరోచిత పోరాటంలో నాటి అగ్రవర్ణ నాయకులు అడుగడుగునా అడ్డుకున్నారని భారతదేశ చరిత్రలో జగమెరిగిన సత్యం కానీ అలాంటి సత్యం నేటి ఆధునిక సమాజంలో తెలియకుండా చరిత్రని అంతా కూడా తారుమారు చేసి అంబేద్కర్ స్థాయిని తగ్గించి అగ్రవర్ణ పాలకులు తమకు అనుకూలంగా స్వాతంత్రానంతరం భారతీయ వ్యవస్థ రూపాన్ని మార్చుకొని అదే గుణాలు కలిగి ఉండడం నేడు మేధావులు, విద్యావంతులు గ్రహించాల్సిన చారిత్రక సత్యం దాగి ఉన్నది. అసమానత విలువలు పాటించే అగ్రవర్ణ సమాజం చేత సామాజిక పరివర్తన కాదని అంబేద్కర్ గ్రహించే భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఇచ్చి తరతరాలుగా అగ్రవర్ణ సమాజం చేత బానిసలుగా, బాధితులుగా ఉన్న 90% బీసీ ఎస్సీ ఎస్టీ లకి తాను కల్పించిన వజ్రాయుధమైన ఓటు ఖడ్గంతో అణగారిన వర్గాల రాజ్యాధికారాన్ని సాధించుకొని సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తన చేసి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ఉన్నత స్థానంలో ఉండి, ప్రపంచానికి పెద్దన్నగా ఉండాలని అదే తన కల అనే సందేశాన్ని ఇస్తూ, గొప్ప లక్ష్యాన్ని అణగారిన సమాజం ముందు పెట్టాడు.భారతదేశంలో అంబేద్కర్ భావజాలాన్ని ఆచరణాత్మకంగా నిరూపణ చేసి అంబేద్కరిజన్ని గెలిపించిన ఒకే ఒక్కడు మాన్యశ్రీ కాన్షీరాం.

అంబేద్కర్ తత్వాన్ని పూర్తిగా అధ్యయనం చేసి అంబేద్కర్ ఈ సమాజం నుండి ఏదైతే ఆశించాడో భారతీయ సమాజం ఎలా ఉండాలని కలలు కన్నడో అంబేద్కర్ కలని నిజం చేసి చూపించిన వ్యక్తి కాన్షీరాం. ఉత్తరప్రదేశ్ కేంద్రంగా భారతదేశం అంతట కూడా అంబేద్కర్ భావజాలాన్ని నిజం చేసి చూపించిన వ్యక్తి కాన్షీరామ్ అనే యోధుడు. ఆ తరువాత అంబేద్కర్ ఉద్యమాన్ని ముందుకు కొనసాగించడం కోసం అంతే తీవ్రస్థాయిలో కృషి చేస్తూ కాన్షీరాం పని విధానాన్ని కొనసాగిస్తూ అంబేద్కర్ తత్వాన్ని ఆచరణాత్మకంగా నిరూపణ చేస్తూ అంబేద్కర్ కలని నిజం చేయడానికి నిర్విరామంగా దాదాపు 15 సంవత్సరాలుగా తెలంగాణ కేంద్రంగా కృషి చేస్తున్న వ్యక్తి "ధర్మ సమాజ్ పార్టీ" వ్యవస్థాపకులు డా. విశారదన్ మహారాజ్. అంబేద్కర్ తత్వాన్ని కాన్షీరాం గెలిపించగా, కాన్షీరాం తదనంతరం అంబేద్కర్ తత్వాన్ని గెలిపించడానికి విశారదన్ మహారాజ్ తెలంగాణ కేంద్రంగా రాజీ పడకుండా సాంస్కృతిక ఉద్యమ పునాదిగా రాజకీయాలు చేస్తున్నారు, కాన్షీరాం వలె విజయం సాధించి విశారదన్ మహారాజ్ కూడా తెలంగాణ కేంద్రంగా అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికారాన్ని సాధించి సామాజిక ఆర్థిక సాంస్కృతిక ఫలితాలని సాధించాలని ఆశిద్దాం, అందుకు భవిష్యత్ కాలమే సమాధానం చెప్పే వరకు వేచి చూడక తప్పదు.! కానీ అంబేద్కర్ పేరుతో ఎన్నో కుల సంఘాలను, సామాజిక సంఘాలు స్థాపించి అంబేద్కర్ కి ఒక అభిమానిగా ఉంటూ ఆయన కోరుకున్న విధంగా సామాజిక పరివర్తన కోసం కృషి చేయకుండా కేవలం అభిమానులుగా ఉంటే అంబేద్కర్ భావజాలం సామాజికంగా, రాజకీయంగా గెలవదు. అంబేద్కర్ భావజాలాన్ని రాజ్యాధికారానికి తీసుకొచ్చి సామాజిక పరివర్తన చేయడమే అంబేద్కర్ ఇచ్చే ఘనమైన నివాలని నేడు వారి అనుచరులు, ప్రభుత్వాలని నడిపే పాలకులు గ్రహించాలి.

# రేషన్ అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దు

- పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష



అమరావతి, ప్రజాభూమి

పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# బీసీసీఐ స్ట్రాంగ్ డెసిషన్

టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ తాజాగా కీలక డెసిషన్ తీసుకుంది. ఇకపై బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో భారత్ ప్రాక్టీస్ సెషన్లను అభిమానులు లేకుండానే నిర్వహించనున్నారు. అడిలైడ్ టెస్టు కోసం టీమ్ఇండియా సాధన చేస్తున్న సమయంలో కొందరు ఫ్యాన్స్ అనుచిత ప్రవర్తనే ఇందుకు కారణమని తెలుస్తోంది.మంగళవారం రోహిత్ సేన ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో భారీగా అభిమానులు అడిలైడ్ స్టేడియానికి వచ్చారు. అయితే అందులో కొందరు భారత ప్లేయర్లను ఉద్దేశించి దురుసు వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. దీంతో పాటు ప్లేయర్లను వారు ఇబ్బంది పెట్టినట్లు సమాచారం."టీమ్ఇండియా ప్రాక్టీస్ చేస్తున్న టైమ్‌లో స్టేడియం అంతా గోల గోలగా ఉంది. సుమారు 3 వేల మందికిపైగా ఈ ప్రాక్టీస్ చూసేందుకు వచ్చారు. అదే ఆస్ట్రేలియా టీమ్ ప్రాక్టీస్ సెషన్ మాత్రం ప్రశాంతంగా సాగింది. అక్కడ మాత్రం వందలోపు అభిమానులు మాత్రమే ఈ సెషన్‌ను వీక్షించారు. విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ ఆడుతున్న సమయంలో కొందరు అభిమానుల్లో ఆ సెషన్‌ను ఫేస్‌బుక్ లైవ్ పెట్టారు. మరికొందరైతే వీడియో కాల్‌లో వారిని చూపిస్తూ గట్టిగా మాట్లాడటం మొదలెట్టారు. అంతేకాకుండా ఒకతను అయితే 'హాయ్' అని చెప్పమంటూ ఓ భారత బ్యాటర్‌ను గుజరాతి భాషలో పదే పదే అడిగినట్టు తెలుస్తోంది. ఇంకోకరేమో క్రికెటర్ శరీరం గురించి ఒకతను అవహేళనగా మాట్లాడాడట. అందుకే ఈ సిరీస్‌లో భారత్ ప్రాక్టీస్‌కు అభిమానులను అనుమతించట్లేదు" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.మరోవైపు రెండో టెస్టు వేదికైన అడిలైడ్‌లో పిచ్ స్పిన్నర్లకూ సహకరిస్తుందంటూ ప్రధాన క్యురేటర్ డామియన్ హెూ పేర్కొన్నాడు. పచ్చిక వల్ల ఆరంభంలో పిచ్ పేసర్లకు అనుకూలిస్తుందని ఆయన అన్నాడు. "అడిలైడ్‌లో లైట్ కింద బ్యాటింగ్ చాలా కష్టమని చరిత్ర చెబుతోంది. అయితే పిచ్‌పై 6 మిల్లీమీటర్ల పచ్చిక ఉంటుంది. పిచ్ నుంచి వీలైనంత పేస్, బౌన్స్ వచ్చేలా చేయడం అలాగే బంతి త్వరగా రంగు కోల్పోకుండా చేయడం కోసమే ఈ పిచ్‌పై మేము ఎక్కువ పచ్చికను ఉంచుతున్నాం. అయితే పిచ్ నుంచి అందరికీ సహకారం లభించేలా చేయాలన్నదే మా ప్రయత్నం" అని డామియన్ చెప్పుకొచ్చాడు.







# తొలి వన్డే - భారత జట్టు ఓటమి!

ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో భారత మహిళా జట్టు పరాజయం చూసింది. ఈ పోరులో ఆతిథ్య ఆస్ట్రేలియా, భారత మహిళా జట్టును 5 వికెట్ల తేడాతో చిత్తు చేసింది.మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 100 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కూడా తడబాటకు గురైంది. లక్ష్యం 101 పరుగులే కావడం వల్ల వికెట్లు పడినా కూడా ఆస్ట్రేలియా పెద్దగా ఇబ్బంది పడలేదు. కేవలం 16.2 ఓవర్లలోనే ఐదు వికెట్లను కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు జార్జియా వోల్ (46బీ 42 బంతులు 6 ఫోర్లు, 1 సిక్స్), ఫోబ్ లిట్చ్ ఫీల్డ్ (35బీ 29 బంతులు 8 ఫోర్లు) మంచిగానే రాణించారు. ఎల్లిస్ పెర్రీ, బెత్ మూనీ, అన్నాబెల్ సుదర్‌ల్యాండ్, అష్లెగ్ గార్డ్నర్, తాహ్లియా మెక్‌గ్రా విఫలమయ్యారు. భారత బౌలర్లలో రేణుకా ఠాకూర్ 3, ప్రియా మిశ్రా 2 వికెట్లు పడగొట్టారు.భారత్ డౌన్ - కెరీర్‌లో మొదటి వన్డే ఆడుతోన్న ఆస్ట్రేలియా బౌలర్ మెగాన్ స్కట్ (5/19) ఐదు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టింది. భారత్ బ్యాటర్లను బెంబేలెత్తించింది. భారత బ్యాటర్లలో జెమీమా రోడ్రిగ్స్ (23) టాప్ స్కోరర్‌గా నిలిచింది.ఆమెతో పాటు హర్లీన్ డియోల్ (19), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (17), రిచా ఘోష్ (14) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. ఓపెనర్లు ప్రియా పునియా (3), స్మృతీ మంధాన (8), దీప్తి శర్మ (1), సైమా ఠాకూర్ (4), టిటాస్ సధు (2), ప్రియా మిశ్రా (0) పరుగులు చేశారు ఆసీస్ బౌలర్లలో మెగాన్ స్కట్ (6.2-1-19-5) వికెట్లు పడగొట్టగా, కిమ్ గార్త్, గార్డెనర్, సదర్లాండ్, అలానా కింగ్ తలో వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ మహిళ జట్టు మూడు వన్డేల మ్యాచ్ ఆడనుంది. రెండో వన్డే బ్రిస్బేన్ వేదికగా డిసెంబర్ 8న జరుగనుంది. మూడో మ్యాచ్ డిసెంబర్ 11న నిర్వహించనున్నారు.

# సునీల్ గవాస్కర్ ఓ జోకర్..

## - ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను ఉద్దేశించి ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లా మాట్లాడుతున్నాడని విమర్శించాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్ధమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌లో భారత్, ఆసీస్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ను ఉద్దేశించి గవాస్కర్.. ఓ పత్రికకు రాసిన కాలమ్ వివాదాస్పదమైంది. రెండో టెస్ట్‌కు ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హజెల్ వుడ్ దూరమవుతున్నాడని గవాస్కర్ పేర్కొన్నాడు. తొలి టెస్ట్ పరాజయంతో ఆసీస్ జట్టులో భయం అలుముకుందని ఈ కాలమ్‌లో ప్రస్తావించాడు. 'తొలి టెస్ట్ ఓటమితో ఆసీస్ జట్టు భయం అలుముకుంది. అందుకే ఆ జట్టు మేనేజ్‌మెంట్ కొందరి సీనియర్లపై వేటు వేసింది. తొలి టెస్ట్ మూడో రోజు హజెల్ వుడ్ మాట్లాడిన మాటలతోనే అతన్ని జట్టులో నుంచి తప్పించనున్నారు. బౌలర్లు ఏం చేయలేరని, బ్యాటర్లే ఆసీస్‌ను రక్షించాలని అతను అన్నాడు. ఆ వ్యాఖ్యలతో ఆ జట్టులోని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. వాస్తవానికి హజెల్ వుడ్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదు. గతంలో టీమిండియా కూడా ఇలానే ఉండేది. ఇప్పుడు ఆసీస్‌లో అలా జరుగుతోంది.'అని పేర్కొన్నాడు. అయితే సన్నీ వ్యాఖ్యలపై ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఓ పాడ్‌కాస్ట్‌లో స్పందించాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్ చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లానే మాట్లాడుతు న్నాడని వ్యాఖ్యానించాడు. అతని వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నాడు. 'సునీల్ గవాస్కర్ ఇప్పుడు వినోద పరిశ్రమలో ఉన్నారని కొన్ని జట్లు అంటున్నాయి. ప్రస్తుతం ఆయన కామెంట్రీ ప్యానెల్‌లో సభ్యుడు. అలాంటి వ్యాఖ్యలను ఆయనకు వినోదాన్నిస్తే.. అదే కొనసాగించమనండి'అని పేర్కొన్నాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్‌పై ఆసీస్ మాజీ ఆటగాళ్లు కూడా విమర్శలు గుప్పించారు.




# చరిత్ర సృష్టించిన బరోడా జట్టు

## - టీ20 క్రికెట్‌లో సంచలన రికార్డ్ నమోదు
## - 20 ఓవర్లలో 349 రన్స్‌తో రికార్డు




బరోడా జట్టు చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్‌లో సంచలన రికార్డ్ నమోదు చేసింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌టైమ్ రికార్డ్ స్కోర్ నమోదు చేసింది. ఇండోర్ వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఇది అత్యధిక స్కోర్. బరోడా జట్టులో భాను పనియా(51 బంతుల్లో 5 ఫోర్లు, 15 సిక్సర్లతో 134 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. అభిమన్యు సింగ్ రాజ్‌పుత్(17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53), శివాలిక్ శర్మ(17 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 55), విష్ణు సోలంకి(16 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీలు బాదారు. ఈ మ్యాచ్‌లో బరోడా బ్యాటర్లు ఏకంగా 37 సిక్సర్లు బాదారు. టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన జట్టుగానూ బరోడా చరిత్ర సృష్టించింది. సిక్కిం బౌలర్లలో టమంగ్, రోషన్ కుమార్ రెండేసి వికెట్లు తీయగా.. తరుణ్ శర్మకు ఓ వికెట్ దక్కింది. అనంతరం సిక్కిం నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 86 పరుగులే చేసి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బరోడా బౌలర్లలో నినద్ రత్వా, మహేష్ పితియా రెండేసి వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యు సింగ్ రాజ్‌పుత్ తలో వికెట్ తీసారు. సిక్కిం బౌలర్ రోషన్ కుమార్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టీ20 క్రికెట్‌లోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా చెత్త రికార్డ్ తన పేరిట లిఖించుకున్నాడు. అతను నాలుగో ఓవర్లు వేసి 81 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలో అతను మోహిత్ శర్మ రికార్డ్‌ను అధిగమించాడు. ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున మోహిత్ శర్మ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 73 పరుగులు సమర్పించుకున్నాడు.




# జూనియర్ ఆసియా కప్ హాకీలో భారత్ విక్టరీ

జూనియర్ ఆసియాకప్ హాకీలో భారత జట్టు వరుసగా తమ ఖాతాలో మూడో టైటిల్?ను వేసుకుంది. సూపర్ ఫామ్‌ను కొనసాగించిన ఆ టీమ్?, బుధవారం జరిగిన ఫైనల్?లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 5-3తో మట్టికరిపించింది. ఇక ఆర్జీత్ నాలుగు గోల్స్‌తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఇక ఫైనల్?లో భారత్ తరపున ఆర్జీత్ నాలుగు గోల్స్ (4వ, 18వ, 47వ, 54వ) కొట్టగా, దిల్‌రాజ్ సింగ్ (19వ) ఓ గోల్ సాధించాడు. అయితే ఈ టోర్నీలో ఆర్జీత్ మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచాడు. అంతేకాకుండా ఓ ఫీల్డ్ గోల్ చేశాడు.మరోవైపు పాకిస్థాన్ జట్టులో సుఫియాన్ (30వ, 39వ) రెండు గోల్స్ చేయగా, హనన్ షాహిద్ (3వ) ఓ గోల్ కొట్టాడు. జపాన్ 2-1తో మలేసియాను ఓడించి టోర్నీలో మూడో స్థానానికి పరిమితమయ్యింది.

అయితే మంగళవారం జరిగిన రెండో సెమీఫైనల్?లో భారత్ 3-1 గోల్స్‌తో మలేసియాపై ఘన విజయం సాధించింది. భారత్ తరపున దిల్‌రాజ్ సింగ్ (10వ నిమిషంలో), రోహిత్ (45వ నిమిషంలో), శార్దానంద్ తివారి (52వ నిమిషంలో) చెరో గోల్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక మలేసియా తరపున అజీముద్దీన్ 57వ నిమిషంలో ఏకైక గోల్‌ను సాధించాడు.

ఇదిలా ఉండగా, ఈ టోర్నీతో భారత్‌కు ఇది అయిదో టైటిల్ కావడం విశేషం. అంతకుముందు 2004, 2008, 2015, 2023లో విజేతగా నిలిచింది. కొవిడ్ కారణంగా 2021లో ఈ టోర్నీ జరగలేదు. దీంతో ఇప్పటివరకు అత్యధికసార్లు ఈ టైటిల్ గెలిచిన జట్టుగా భారత్ రికార్డుకెక్కింది. ఇక టీమ్ఇండియా తర్వాత పాకిస్థాన్ ఈ ట్రోఫీని మూడు సార్లు అందుకుంది.

మరోవైపు ఈ ట్రోఫీ గెలిచిన సందర్భంగా ప్లేయర్లకు అలాగే సిబ్బంది కోసం హాకీ ఇండియా భారీ నజరానా ప్రకటించింది. ఒక్కో ఆటగాడికి చెరో రూ. 2 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా సిబ్బందికి తలో రూ. 1లక్ష రివార్డును ఇవ్వాలని నిర్ణయించికున్నట్లు పేర్కొంది.



# పుష్ప.2 స్క్రీనింగ్ లేనట్లే..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన తాజా చిత్రం పుష్ప 2 ది రూల్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే బుధవారం రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడుతుండగా.. బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుని రన్ అవుతుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఓపెన్ అవ్వలేదన్న విషయం తెలిసిందే. గత నాలుగు రోజులు నుంచి అభిమానులు కూడా ప్రసాద్స్‌లో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడూ బుకింగ్ చేద్దామా అని ఆతృతతో ఎదురుచూస్తున్నారు. దీనికి కారణం ఏంటి అని చూస్తే.. ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యంకు.. 'పుష్ప 2' నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్‌కి ఇంకా డీల్ కుదరట్లేదు అని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రసాద్ నుంచి ఎక్కువ షేర్ మైత్రి అడిగినట్లు సమాచారం. అయితే ఈ వార్తలపై ప్రసాద్స్ మల్టీప్లెక్స్ తాజాగా స్పందించింది. పుష్ప 2 సినిమాను ప్రసాద్స్‌లో ప్రదర్శించట్లేమని వెల్లడించింది. మా విలువైన స్పాన్సర్స్‌కి, పార్టనర్స్‌కి.. 2 దశాబ్దాలకు పైగా.. మేము సినీ ప్రేక్షకులకి గొప్ప సినిమా అనుభూతిని అందించడానికి కట్టుబడి ఉన్నాము. అనుకోని కారణాల వల్ల, మేము పుష్ప 2 సినిమాను ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ప్రదర్శించలేక పోతున్నాము. ఈ విషయం మీకు ఇబ్బంది కలిగించి ఉంటే మేము దానికి చాలా చింతిస్తున్నాము. ఈ విషయంలో మా హృదయపూర్వక క్షమాపణలు తెలుపుకుంటున్నాము. ఈ వివాదాన్ని అర్థం చేసుకొని మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. మీ మద్దతు.. విధేయత మాతో ఎల్లప్పుడు ఉంటాయని కోరుకుంటున్నాము అంటూ ప్రసాద్స్ అధికారికంగా వెల్లడించింది.

# పూరీ పవర్ ఫిలాసఫీ



టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరీ సినిమాలను తెరకెక్కించడమే కాకుండా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫిలాసఫీ పేరిటా పాడ్ కాస్ట్‌లు చేస్తాడన్న విషయం తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ అనే ? పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుంటాడు. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. ఈ వారం పవర్ ఫిలాసఫీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పవర్ అంటే ఏంటి.. నాకు అది కావాలి ఇది కావాలి అని కోరుకోవడం పవర్ కాదు. అవి నాకు వద్దు అనుకోవడం పవర్. జీవితంలో కొన్ని కొన్ని వదులుకునే సత్తా ఉండటం పవర్. చెయ్యి చాచటం పవర్ కాదు దానం చేయటం పవర్. అంత చలిలో నీ ఒంటి మీద ఉన్న శాలువ తీసి పక్కవాడికి కప్పడం పవర్. దాచుకోవడం పవర్ కాదు. పదిమందికి పంచడం పవర్. చాలా విషయాల్లో చాలా మందికి నో చెప్పగలగాలి. కానీ అలా చెప్పకపోవడం పవర్. జీవితంలో ఒంటరిగా ఉండగలగటం పవర్. నాకు పిల్లలు వద్దు అనుకోవడం పవర్. ఒంటరిగా నీతో నువ్వు కూర్చోగలగడం.. నీ నిర్ణయాలు నువ్వు తీసుకోగలగడం. ఎవరి మీద ఆధారపడకుండా బతకడం పవర్. సమస్యలు వస్తే వాటికి దూరంగా పోవడం పవర్ అవ్వదు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం పవర్. సింపుల్‌గా బతకటం ఎవ్వరిని నొప్పించకుండా ఉండటం. ఇవన్ని పవర్‌ఫుల్ లక్షణాలు. ఒక రాజ్యాన్ని సృష్టించడానికి మీకు పవర్ కావాలి. అదే రాజ్యాన్ని వదులుకోవడానికి కూడా ఇంకా పవర్ కావాలి. ఈ విషయంలో మంచి ఉదాహరణ గౌతమ బుద్ధుడు. ఈ మధ్యకాలంలో బుద్ధుడి కంటే ఎక్కువ త్యాగం చేసిన వ్యక్తి ఒకడు ఉన్నాడు. అతని పేరు సిరిపాన్ని. అతను మలేషియన్ బిలియనర్. తన వద్ద ఉన్న 50 వేల కోట్ల ఆస్తిని వదులుకొని బౌద్ధ సన్యాసిగా మారాడు. అతను ఇప్పుడు థాయిలాండ్, మయన్మార్ బోర్డర్‌లో ఒక ఫారెస్ట్ లో ఉన్న బౌద్ధ మఠంలో సన్యాసి జీవితం గడుపుతున్నాడు. అంత డబ్బు మనం జీవితంలో సంపాదించలేము. చేతుల్లో ఉన్న అంత సంపదని సునాయాసంగా ధారాదత్తం చేయడం పవర్. ఇలా ఎన్నో పనులు మనం చేయలేకపోయినా కనీసం మీ పెదాల మీద ఎప్పుడూ ఒక చిరునవ్వు ఉంటే.. మీరు అందరికంటే పవర్‌ఫుల్ అంటూ పూరీ చెప్పుకోచ్చాడు.

# నాగచైతన్య వివాహంపై సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్





అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పోస్ట్ ఆసక్తికరంగా మారింది. సామ్ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తినింపే వీడియోలు, కొటేషన్‌లూ పంచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి వీడియో ఒకటి ఇన్‌స్టా స్టోరీస్‌లో తాజాగా షేర్ చేసింది. ఈ వీడియోలో ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య కుస్తీ పోటీ జరుగుతోంది. మొదట్లో ఆ అబ్బాయి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆటలోకి దిగుతాడు. చివరికి అమ్మాయి చేతిలో ఓడిపోతాడు. ఈ వీడియో షేర్ చేసిన సామ్.. 'ఈ అమ్మాయిలా పోరాడండి' అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.




# ఓటీటీలోకి అలియాభట్ 'జిబ్రా'

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది. అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి? తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పించి బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# బుల్లితెర నటి శోభిత ఆత్మహత్య..



చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. కన్నడ టీవీ సీరియల్ బ్రహ్మగంతు ఫేమ్ శోభిత శివన్న కన్నుమూశారు. కన్నడతో పాటు తెలుగులోనూ పలు సీరియల్స్‌లో నటించిన శోభిత ఆత్మహత్య చేసుకుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి శ్రీరామ్‌నగర్‌లోని తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శోభిత ఆత్మహత్య సమాచారం తెలుసుకున్న గచ్చిబౌలి పోలీసులు.. ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలరించారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా, సీరియల్స్ ద్వారా బుల్లితెర ప్రపంచంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న శోభిత ప్రస్తుతం తన భర్త సుధీర్‌తో కలిసి శ్రీరామనగర్ కాలనీలో నివసిస్తోంది. అయితే, పెళ్లి తర్వాత శోభిత ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. సీరియల్స్ మాత్రమే కాకుండా తెలుగులో ఫస్ట్ డే ఫస్ట్ షో అనే సినిమాలోనూ నటించింది. శోభిత ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం అనంతరం ఆమె మృతదేహాన్ని బెంగళూరుకు తరలించనున్నారు. ఆమె మృతి పట్ల సినీ, సీరియల్ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.